క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఇబ్రహీంపట్నం రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పండల లక్ష్మీపతిగౌడ్ పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌కు చెందిన కందికంటి సుధాకర్‌గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సిఫారసు మేరకు పంపగా రూ.60 వేలు చెక్కు మంజూరైంది. దీంతో బుధవారం చెక్కును ఎంపీ రాజేందర్ బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కొంగరకలాన్‌వాసులు, నాయకులు పాల్గొన్నారు.

వ్యసనాల బారిన పడొద్దు

సీఐ నందీశ్వర్‌రెడ్డి



విద్యార్థులతో సమావేశమైన సీఐ, ప్రిన్సిపాల్

యాచారం: పట్టుదలతో చదవాలి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని యాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాల స్థాయిలో ఎంతో కష్టపడి చదవాలని సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఉద్యోగాలతోనే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ జంగయ్యగౌడ్

ఇబ్రహీంపట్నం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి ఎంపీడీఓ యెల్లంకి జంగయ్యగౌడ్ సూచించారు. ముకునూర్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని హౌసింగ్ ఏఈ వైష్ణవితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జంగయ్యగౌడ్ మాట్లాడుతూ.. గ్రామానికి మంజూరైన 16 ఇళ్లకుగాను 13 మంది గ్రౌండ్, మూడు ఇళ్లు బెస్‌మెంట్ లెవెల్ పనులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వారితోపాటు గ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్ ఉన్నారు.

పాఠశాలల సమయాన్ని మార్చాలి



ఎంఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న పీఆర్టీయూ నేతలు

ఇబ్రహీంపట్నం: గతంలో పనిచేసిన మాదిరిగా పాఠశాలల సమయాన్ని మార్చాలని మండల విద్యాధికారి హీర్యానాయక్‌కు పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గతంలో మాదిరిగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3:35 గంటల వరకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్లేష్, మహేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు

రోడ్డుపై గుంతల పూడ్చివేత

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ఫత్తేపూర్ రైల్వే బ్రిడ్జి నుంచి కంది వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించిన చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం బుధవారం గుంతలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సమీపంలోని రెడిమిక్స్ ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడి, గుంతల్లో కాంక్రీటు వేయించారు. ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ సీఐ చేసిన పని పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కార్మిక హక్కులు హరిస్తే సహించం

వివిధ కార్మిక సంఘాల నాయకులు



మంచాల: సార్వత్రిక సమ్మెలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు



ఆమనగల్లులో కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



ఆమనగల్లు: మానవహారం చేపట్టిన కార్మిక, ప్రజాసంఘాల నాయకులు



తలకొండపల్లిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నం: సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



యాచారం: ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

ఆమనగల్లు: కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల వెంకటయ్య ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వివిధ కార్మిక సంఘాలు, సీఐటీయూ, వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా వద్ద కార్మికులు, కర్షకులు కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 8 గంటల పనిదినాన్ని ఎత్తివేసి 10 గంటల తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, సీపీఎం కన్వీనర్ శివశంకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు జహంగీర్, కృష్ణయ్య, సురేందర్, యాదయ్య, పద్మ, గోపి, ఎల్లమ్మ, అలివేలు, పాండు, లక్ష్మణ్, శ్రీను, హంసమ్మ, రవి, రాములు, సుధాకర్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

తలకొండపల్లి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి రాస్తారోకో చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కురుమయ్య, చెన్నయ్య, గోపాల్‌నాయక్, జోతయ్య, శంకర్, శేఖర్, తిరుపతయ్య, రాజు, చెన్నయ్య, రమేశ్, పోచయ్య, నిర్మల, శ్రీదేవి, శివజ్యోతి, జంగయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెలో భారీ ప్రదర్శన

యాచారం: కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా యాచారంలో కార్మిక సంఘాలు భారీ ప్రదర్శన, ర్యాలీ చేపట్టాయి. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, అంగన్‌వాడీ తదితర ప్రజా సంఘాల కార్మికులు ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ ర్యాలీని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తెస్తూ కార్మికులకు జీవనోపాధి లేకుండా చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, అంజయ్య, బ్రహ్మయ్య, చందునాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్షకులపై ప్రభుత్వాల చిన్నచూపు

ఇబ్రహీంపట్నం: కార్మికులు, కర్షకుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న ఆరోపించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకోచ్చిన 4 లేబర్ కోడ్‌లను దద్దు చేసి, 12 గంటలు కార్మికులు పనిచేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలన్నారు.

హైవేపై వామపక్షాల ర్యాలీ



హయత్‌నగర్: జాతీయ రహదారిపై ర్యాలీ చేస్తున్న వామపక్ష నాయకులు

హయత్‌నగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పోలీసులు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో హరిసింగ్‌నాయక్, శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



తుర్కయంజాల్: సమ్మెలో కార్మిక సంఘాల నాయకులు

తుర్కయంజాల్: కార్మికులను బానిసలుగా తయారుచేసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి యాదయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఎం, సీపీఐ తదితర పార్టీల నాయకులు, కార్మికులు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిషన్, శివకుమార్‌గౌడ్, నర్సింహ, శ్రీశైలంగౌడ్, దేవానాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి

మంచాల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదెరె హన్మంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో రైతు వేదిక భవనంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలను రాయితీపై అందిస్తుందని చెప్పారు. ఆధునిక పద్ధతిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే దిశగా కార్యక్రమాలు తీసుకుంటున్నారన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేష్‌యాదవ్, ఎంపీడీఓ బాలశంకర్, ఏఈఓ సాయివాణి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్



మాట్లాడుతున్న మహ్మద్ అలీఖాన్‌బాబర్

షాద్‌నగర్‌రూరల్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం జిల్లా మినరల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ప్రభుత్వం రూ.1.20లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ నిధులతో జిల్లేడ్‌చౌదరిగూడ మండలంలో రెండు, కేశంపేట మండలంలో నాలుగు, ఫరూఖ్‌నగర్ మండలంలో ఒకటి, నందిగామ మండలంలో మూడు చొప్పున అభివృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ నిధులను పాఠశాల అదనపు తరగతి గదులు, సీసీ రోడ్లు, రహదారి నిర్మాణం పనులకు వినియోగించనున్నారని తెలిపారు. త్వరలో టెండర్లను పూర్తి చేసిన వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నిధుల మంజూరు ఉత్తర్వులను జారీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఆదివాసీ కాంగ్రెస్ కో–ఆర్డినేటర్ రఘునాయక్, చౌదరిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, నాయకులు ఎండీ.ఇబ్రహీం, కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం, మురళీమోహన్, పుల్లారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

షెడ్ నిర్మాణానికి భూమిపూజ

కొందుర్గు: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో పేరెంట్స్ సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న షెడ్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంజల్‌పహాడ్ గ్రామస్తుడు కృష్ణ పాఠశాల ఆవరణలో రూ.2లక్షల సొంత ఖర్చుతో షెడ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. కృష్ణను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి నిస్సీ షేకీనా, నాయకులు జహంగీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఎల్‌ఓలకు శిక్షణ

ఆమనగల్లు: పట్టణంలోని రైతు వేదిక భవనంలో గురువారం బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు తహసీల్దార్ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి మండలంలోని బీఎల్‌ఓలు హాజరు కావాలని కోరారు.

నేడు గురుపౌర్ణమి

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఇందుకు దేవాలయాన్ని అలంకరించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతి, అనంతరం వ్రతం నిర్వహించనున్నారు. గురు పౌర్ణమి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు పాలాది ఆంజనేయులు కోరారు.

నేడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి పర్యటన

మంచాల: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి గురువారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. లింగంపల్లి, తాళ్లపల్లిగూడ, తిప్పాయిగూడ, చిత్తాపూర్, రంగాపూర్, బీదేడ్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించనున్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఉత్సవాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: గురుపౌర్ణమి ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఖానాపూర్ సమీపంలోని ఏకశిలా శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో మూడు రోజుల పాటు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. సాయిబాబాకు పంచామృత అభిషేకాలు, కనకాభిషేకం, అర్చనలు, హారతి అన్నదానం నిర్వహించారు. గురువారం 108 కలశాలతో అభిషేకం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరు



ఆమనగల్లులో ఏబీవీపీ జెండా ఆవిష్కరణలో నాయకులు, విద్యార్థులు

ఆమనగల్లు: పట్టణంలో బుధవారం ఏబీవీపీ(అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఏబీవీపీ పతాకాన్ని నగర కార్యదర్శి శివ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, భరత్, సురేశ్, గోపి, గిరి, నరేశ్, మల్లేశ్, అంజి, సుమన్‌నాయక్, సురేశ్‌నాయక్, శివాచారి, తరుణ్, సునీల్, అనిల్, శ్రీశైలం, నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అలాగే తలకొండపల్లి మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ వేడుకల్లో నగర కార్యదర్శి భరత్ జెండా ఆవిష్కరించారు. నాయకులు విజయ్‌కుమార్, వెంకటేశ్‌నాయక్, గిరి, రఘువరణ్, వెంకటేశ్, గణేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

కడ్తాల్: విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని సంఘం నగర కార్యదర్శి పవన్ అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి, జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, అర్జున్, సాయికుమార్, సందీప్, శివ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీని విద్యార్థులతో చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్, జిల్లా కన్వీనర్ శివకృష్ణ నాయకులు జగదీశ్, గుణవంత్‌రెడ్డి, పవన్, మహేందర్, నవీన్, ఆదర్శ్, అజయ్, జశ్వంత్, నవదీప్, కార్తీక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి



తలకొండపల్లిలో మొక్క నాటిన ప్రిన్సిపాల్ మాధవరావు, విద్యార్థులు

ఆమనగల్లు: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు సూచించారు. పట్టణంలోని కళాశాల ఆవరణలో బుధవారం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు, మానవాళి మనుగడకు మొక్కలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు జైపాల్, వెంకటయ్య, పర్వతాలు, నాగమణి, కృష్ణయ్య, విష్ణు, రవి, అలివేలు, చంద్రశేఖర్, చైతన్య, విజయ తదితరులు పాల్గొన్నారు. అలాగే తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాధవరావు మొక్కలను నాటారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ షణ్ముకరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఏపీఎం రాజేశ్వరి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

కడ్తాల్: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐకేపీ ఏపీఎం రాజేశ్వరి అన్నారు. ఇందిరా మహిళ శక్తి సంబురాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘాల్లో సభ్యులు చేరాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి, మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల సాధికారిత సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమని గ్రహించిన ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తికి భారీగా నిధులు వెచ్చిస్తోందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీలేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సుల కోసం పెట్టుబడి, మహిళ శక్తి క్యాంటీన్లు, సోలార్‌ప్లాంట్‌లు, పెట్రోలు బంకుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కుమార్తె, కార్యదర్శి పుష్పలత, కోశాధికారి వరలక్ష్మి, సీసీలు రాములు, జరీనా, వసంత, మల్లేశ్, నర్సింహ, వీఓఏలు లావణ్య, శోభ, వనిత తదితరులు పాల్గొన్నారు.

11న కల్వకుర్తిలో మంత్రుల పర్యటన

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని మాడ్గుల, వెల్దండ, కల్వకుర్తి మండలాలలో ఈనెల 11న రాష్ట్రమంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణరావు, ఎంపీ మల్లురవి పర్యటించనున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రూ.189 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఈ మేరకు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి వెల్లడించారు. మాడ్గుల మండలంలో నూతనంగా నిర్మించే ప్రభుత్వాస్పత్రి భవన నిర్మాణానికి, రూ.30 కోట్లతో అభివృద్ధి పరిచే మాడ్గుల నుంచి దేవరకొండ రోడ్డు పనులు తదితర వాటికి ప్రారంభోత్సవాలు చేస్తారని వివరించారు. సమావేశంలో పీసీబీ మాజీ సభ్యులు బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అశోక్‌రెడ్డి, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, రాజేశ్, ఆనంద్‌కుమార్, మోతీలాల్, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా శక్తి సంబురాలు



సంబురాల్లో పాల్గొన్న మహిళా సంఘం సభ్యులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామ మహిళా సంఘం కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘం అధ్యక్షురాలు ప్రణీత ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీసీ శివకుమార్, వీఓఏ మొయినుద్దీన్ హాజరై రుణాలు, చెల్లింపులపై గ్రామంలో సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందన్నారు. ప్రతీ మహిళను గ్రామ సంఘంలో సభ్యురాలిగా చేర్పించడంతో పాటుగా వారికి రుణాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. మహిళా సంఘం సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం కార్యదర్శి లక్ష్మమ్మ, కోశాధికారి చిట్టెమ్మ, సభ్యులు యాదమ్మ, లక్ష్మి, శశికళ, కొమురమ్మ, గమ్మి, నవీన, మంజుల, అలివేలు, సలీమాబేగం, మానస, జ్యోతి, కమ్లీ, గ్రామ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్‌తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత శివశంకర్‌గౌడ్ విద్యార్థుల పట్ల ఉదారత చాటుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆయన బుధవారం తన సొంత ఖర్చులతో భోజన ప్లేట్స్, వాటర్ బాటిల్స్, గ్లాసులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంగూర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాయకులు, వ్యాపారులు తమవంతు సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.